క్లుప్తంగా

క్రీడాకారులకు అభినందన



పెనుగంచిప్రోలు: జాతీయస్థాయిలో ఢిల్లీలో నిర్వహించనున్న రాకెట్‌బాల్ క్రీడాపోటీలకు ఎంపికైన పెనుగంచిప్రోలుకు చెందిన పరగటి రాణా ప్రతాప్, పొట్టపింజర గణేష్‌లను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్ శుక్రవారం అభినందించారు. ఢిల్లీ వెళ్లేందుకు వారికి ఆర్థికసాయం అందించారు. జాతీయస్థాయిలో కూడా సత్తా చాటాలని సూచించారు. వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, ఆలయ డైరెక్టర్ బెజవాడ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ బాడిశ పాపారావు, నాయకులు కర్ల గోపయ్య, ముండ్లపాటి శ్రీకాంత్, వేల్పుల రాము, అజయ్, గుర్రాల గోపి పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

బూదవాడ(జగ్గయ్యపేట): మండలంలోని బూదవాడ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంఈఓ రవీందర్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల హెచ్‌ఎం సుధాకర్, ఉపాధ్యాయులు పల్లవి, వెంకటేశ్వర్లు, సీఆర్పీలు పాల్గొన్నారు. అనంతరం ఎంఈవో రవీందర్ బలుసుపాడు పాఠశాలను పరిశీలించారు.

సావిత్రీబాయి పూలే కృషి స్ఫూర్తిదాయకం

జగ్గయ్యపేటఅర్బన్/జగ్గయ్యపేట: బాలికా విద్య, మహిళల అభ్యున్నతికి సంఘసంస్కర్త సావిత్రీబాయి పూలే అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు కొనియాడారు. సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విజయవాడ రోడ్‌లోని సావిత్రీబాయి పూలే విగ్రహానికి పలువురు బీసీనేతలతో కలిసి తన్నీరు నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికా విద్యను స్వయంగా ప్రోత్సహించి నేటితరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని గుర్తుచేశారు. సావిత్రీబాయి పూలేకు నివాళులర్పించినవారిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు వట్టెం మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నీసాఫిరోజ్, నాయకులు చౌడవరపు జగదీష్, షేక్ జుబేర్, మాజీ ఎంపీపీ పెంటి శ్రీనివాసరావు, నంబూరి రవి, బద్దూనాయక్, కన్నమాల శామ్యూల్, శ్రీనివాసగౌడ్, సూరిబాబు, మన్నె అప్పారావు, బీసీ నాయకులు జవ్వాజి నరసింహారావు, నాయకులు వేముల విజయ్, గోగుల వెంకయ్య, బీఎస్ఎన్ఎల్ రామారావు, గంగోలు వినోద్, గొట్టిపాల సురేష్, బీమవరపు రమేష్, గడ్డం రామకృష్ణ, సన్నీ, వెంకట భవాని ఉన్నారు. అదేవిధంగా ఐదోవార్డులోని ప్రభుత్వ పాఠశాలలో వైఎస్సార్ సీపీ ఆధర్వంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలకు తన్నీరు నాగేశ్వరరావు హాజరయ్యారు. మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. 5వవార్డు కౌన్సిలర్ వట్టెం మనోహర్ పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే తాతయ్య..

సావిత్రీభాయి పూలే విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, సావిత్రీబాబు పూలే విగ్రహ వ్యవస్థాపకులు చారుగుండ్ల కొండ, రాష్ట్ర, జిల్లా నాయకులు పచ్చిపాల నాగేశ్వరరావు, పోలంపల్లి రాధమ్మ, తూమాటి కృష్ణ, దేవరకొండ శ్రీను, కుంభ వెంకటేశ్వరరావు, న్యాయవాది మెట్టెల ఆంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, వత్సవాయి జెడ్‌పీటీసీ సభ్యులు యేసుపోగు శ్రీనివాస్, ఈమని కిషోర్‌కుమార్, మాజీ కౌన్సిలర్ కొండ, ఆవాల భవానీప్రసాద్, ప్రహ్లాద్, బాలకోటి ఉన్నారు. అదేవిధంగా జగ్గయ్యపేట మండలంలోని గండ్రాయి ప్రభుత్వ పాఠశాలలో సావిత్రీభాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి హెచ్‌ఎం నేలవెల్లి రమేష్ బాబు, ఉపాధ్యాయులు సుబ్బారావు, దేవదానం, రమాదేవి, పద్మావతి, కృష్ణరాజు, వెంకట్రావమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు.



పేటలో సావిత్రీబాయిపూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తన్నీరు నాగేశ్వరరావు, నాయకులు

కంచికచర్ల మండలంలో..

కంచికచర్ల : స్థానిక అంబేడ్కర్ నగర్‌లో సావిత్రీబాయి పూలే జయంతిని శుక్రవారం నిర్వహించారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి కవి, రచయిత తంగిరాల సోనీ, నాయకులు కర్ల రవికుమార్, బెజ్జం భూషణం, గల్లా పుల్లారావు, చింతపల్లి ఆంజనేయులు, యాదాల క్రీస్తు రాజు, జంగా ప్రభాకరరావు, చింతపల్లి మురళీకృష్ణ, కోదాటి మన్మధరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.స్థానిక అక్షర జూనియర్ కళాశాలలో సావిత్రీబాయి పూలేకు ప్రిన్సిపాల్ సుధాకర్, గోపీ నాయక్, విద్యార్థులు నివాళులర్పించారు.

వీరులపాడులో..

వీరులపాడు: మండలంలోని తాటిగుమ్మి ప్రాథమికోన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి హెచ్‌ఎం కామా ప్రభాకరరావు, ఉపాధ్యాయులు రేవతి, కిరణ్‌కుమారి, రామకృష్ణ, గాలీబాషా నివాళులర్పించారు.

నందిగామలో..

నందిగామటౌన్:గోళ్లముడి, చందాపురం గ్రామాల్లోని పాఠశాలల్లో శుక్రవారం దేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. హెచ్‌ఎంలు శ్రీనివాసరావు, ఆరేపల్లి భిక్షాలు సావిత్రీబాయి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు షేక్ నవాబ్‌జాని, అన్నాబత్తుల సత్యనారాయణ పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఎంపీపీ మార్కపూడి గాంధీ, ఎంపీడీఓ జి.శ్రీను, ఏఓ కె.సిద్ధారెడ్డి, ఈఓపీఆర్‌డీ కె.సుబ్బారావు, ఏపీఓ తిరుపతయ్య తదితరులు పూలమాలలువేసి నివాళులర్పించారు.



కంచికచర్లలో సావిత్రీబాయి పూలేకు నివాళులర్పిస్తున్న సోని, రవికుమార్ తదితరులు



పేటలో సావిత్రీబాయి పూలేకి నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు



పెనుగంచిప్రోలులో నివాళులర్పిస్తు్న ఎంపీపీ గాంధీ, ఎంపీడీఓ శ్రీను, అధికారులు



పేటలో సావిత్రీబాయి పూలేకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య, నాయకులు



చందాపురంలో సావిత్రీబాయి పూలేకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : సీఐ



కొణకంచిక్రాస్‌రోడ్డ్(పెనుగంచిప్రోలు): వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని జగ్గయ్యపేట సీఐ పీ వెంకటేశ్వర్లు సూచించారు. మండల పరిధిలోని కొణకంచి క్రాస్‌రోడ్డు వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం రేడియం స్టిక్కర్లతో కూడిన ప్రత్యేకంగా స్టాపర్స్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వేల సంఖ్యలో వాహనాలు తెలంగాణ నుంచి ఆంధ్రాకు వచ్చే అవకాశం ఉందన్నారు. వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటిస్తే హాయిగా వారి గమ్యస్థానాలకు చేరతారన్నారు. ప్రయాణంలో నిద్ర వస్తే వాహనాలను పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపి కొంత విశ్రాంతి తీసుకోవాలని వాహనదారులకు సూచించారు. రోడ్డు క్రాసింగ్ ప్రదేశాల్లో నెమ్మదిగా వాహనాలు నడపాలన్నారు. నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎస్ఐ ఎంఎస్‌కె అర్జున్, సిబ్బంది పాల్గొన్నారు.

కిశోర బాలలకు పోషకాహారం అందించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ విజయలక్ష్మి

కంచికచర్ల: కిశోర బాలలకు పౌష్టికాహారం, నాణ్యమైన విద్య, సంపూర్ణ ఆరోగ్యం అందేలా ఆయా విభాగాల అధికారులంతా సమష్టిగా కృషిచేయాలని ఎంపీడీఓ బి.ఎం.విజయలక్ష్మి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కిశోరి వికాసం-2 కార్యక్రమంపై ఆయా విభాగాల అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. నందిగామ ఐసీడీఎస్ సీపీడీఓ వి.భాగ్యరేణుక, ఏసీడీపీఓ కృష్ణకుమారి, ఎల్‌సీపీఓ కిరణ్, క్రాఫ్ట్ టీచర్ దివ్య, లెక్చరర్ సుధారాణి, కరాటే మాస్టర్ ఎం నరసింహారావు, యోగా గురువు డి.నరసింహారావు, సూపర్‌వైజర్లు తారాజీ, కరీమాబీ, ఉపాధ్యాయులు, వీఆర్వోలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు : ఆర్డీఓ



చందర్లపాడు(నందిగామటౌన్): రెవెన్యూ సదస్సుల్లో రైతులు అందించిన అర్జీల పరిష్కారానికి ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు నందిగామ ఆర్డీఓ బాలకృష్ణ తెలిపారు. మండలంలోని వెలది గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ పాల్, రైతులు పాల్గొన్నారు.

వీరులపాడు మండలంలో..

గూడెంమాధవరం(వీరులపాడు): మండలంలోని గూడెంమాధవరంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ హుస్సేన్ పాల్గొని రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఎంపీడీవో అరుంధతీదేవి, సర్పంచ్ బండి సునీత, ఎంపీటీసీ సభ్యురాలు బండి సీతామహాలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న శ్రీశ్రీనివాసుని కల్యాణం ముగ్గు



జగ్గయ్యపేట అర్బన్: ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ ప్రపంచ స్థాయి ముగ్గుల పోటీలో భాగంగా స్థానిక బంగారుకొట్ల సెంటర్‌లో మామిడి హర్షిత తనస్వగృహంలో వేసిన శ్రీశ్రీనివాస కల్యాణం ముగ్గును ఎమ్మెల్యే తాతయ్య పరిశీలించారు. ముగ్గును అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారంటూ ఎమ్మెల్యే, ఆమెను అభినందించారు. పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచుకోవాలని ఆకాంక్షించారు. హర్షిత మాట్లాడుతూ ఈ ముగ్గును వారం రోజులుగా వేస్తున్నానని, మరో వారంరోజుల్లో పూర్తవుతుందని తెలిపారు. అనంతరం ఆన్‌లైన్‌ద్వారా ముగ్గును పోటీలకు పంపిస్తానని వివరించారు.

పోస్టుకార్డు ద్వారా న్యూ ఇయర్ విషెస్



నందిగామటౌన్: చిన్నారులకు అమ్మమ్మ, తాతయ్య, నానమ్మలపై ప్రేమాభిమానాలు, ఆప్యాయత, అనురాగాలు పెంచాలనే ఉద్దేశ్యంతో గ్రాండ్ పేరంట్స్‌కు విషెస్ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాకతీయ అపోలో విద్యా సంస్థల నిర్వాహకుడు కాపా రవీంద్రనాథ్ తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులు తమ గ్రాండ్ పేరంట్స్‌కు న్యూ ఇయర్, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం పోస్టుకార్డులు రాసి పంపారు. టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు .

సూర్యఘర్ పథకంపై సమీక్ష

చిల్లకల్లు(జగ్గయ్యపేట): సచివాలయ ఉద్యోగులు సూర్యఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో నితిన్ ఆదేశించారు. తన కార్యాలయంలో శుక్రవారం ఆయన సూర్యఘర్ పథకంపై సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈవో పీఆర్డీ పద్మ, కార్యదర్శులు సంక్రాంత్, శివాజీ, శ్రీనివాసరెడ్డి, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



పేట.. వ్యాపారాలకు పెట్టని కోట



జగ్గయ్యపేట: విద్య, వైద్య, వ్యాపార రంగాలు రోజురోజుకు అభివృద్ధి చెందుతుండటంతో జగ్గయ్యపేట పట్టణం వ్యాపార రంగానికి పెట్టని కోటలా నిలుస్తోంది. ఇతర ప్రాంతాలతో పోల్చితే రియల్ ఎస్టేట్‌తోపాటు బంగారం, సిమెంటు వ్యాపారాల్లో జగ్గయ్యపేట అగ్రగామిగా నిలుస్తోంది.

ఆశాజనకంగా రియల్‌ఎస్టేట్ రంగం.

జగ్గయ్యపేట పట్టణంలో రియల్ ఎస్టేట్ రంగం ఆశాజనకంగా ఉంది. గతంలో 30వేలు ఉన్న జనాభా 60వేలకు చేరడంతో పట్టణం రోజురోజుకు విస్తరిస్తోంది. కోదాడరోడ్డులోని శాంతినగర్, విష్ణుప్రియనగర్ ప్రాంతాల్లో నూతన అపార్ట్‌మెంట్లు నిర్మాణంలో ఉన్నాయి. పలు వెంచర్లతో రియల్‌ఎస్టేట్ వ్యాపారం కళకళలాడుతుంది. నాలుగు లేన్ల రోడ్డు ఉండటంతో జగ్గయ్యపేట-చిల్లకల్లు మధ్య పట్టణం విస్తరిస్తోంది.ఈప్రాంతంలో పలువురు బిల్డర్లు నూతన భవనాలు, డూప్లెక్స్ హౌస్‌లు, అపార్ట్‌మెంట్ల నిర్మాణాలు చేపడుతున్నారు. పట్టణానికి సమీపంలో ఉన్న రామ్‌కో, హేమాద్రి, అల్ట్రాటెక్, కేసీపీ, కాకతీయ సిమెంట్స్ ఫ్యాక్టరీలు నిత్యం వేల టన్నుల్లో సిమెంటును దేశంలోని ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నాయి. ఆయా పరిశ్రమల్లో 20వేల మందికిపైగా కార్మికులు పనిచేస్తున్నారు.

ఆభరణాల తయారీకి కేంద్రం...

రాష్ట్రంలోనే బంగారు అభరణాల తయారీకి పెట్టింది పేరు జగ్గయ్యపేట. నిత్యం ఇక్కడ బంగారం విక్రయాలు కోట్ల రూపాయల్లో జరుగుతుంటాయి. అంతేకాకుండా పట్టణంలోని బంగారపు కొట్ల సెంటర్ అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రసిద్ధి. అభరణాలు తయారీ చేసే వారిలో అన్నివర్గాల వారు ఉండటం మరో విశేషం. ఇక్కడి జ్యూవెలరీ షాపులు ఉదయం నుంచి రాత్రి వరకు కస్టమర్లతో కళకళలాడుతూ ఉంటాయి.

విద్యారంగంలోనూ ముందంజ....

పేట ప్రాంతం విద్యారంగంలోనూ ముందంజలో ఉంది. ఇక్కడ 60కి పైగా ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నాయి. ముఖ్యంగా నారాయణ, చైతన్య, విజ్ఞాన్, చేగు విద్యాలయాలతో పాటు తపోవన్ విద్యాలయం సింగపూర్ బేస్‌డ్ సిలబస్ ప్రాముఖ్యతను సంతరించుకోగా రామ్‌కో సేత్‌రామల్ విద్యామందిర్, స్టీల్‌ప్లాంట్, డిఏవి విద్యాలయాలు సెంట్రల్ సిలబస్‌కు నిలయాలు.

ప్రముఖ వస్త్ర దుకాణాలు ఏర్పాటు..

విజయవాడ, హైదరాబాద్ లాంటి మహానగరాల్లో ఉన్న పెద్దపెద్ద వస్త్ర దుకాణాలు వాటి షోరూమ్‌లను జగ్గయ్యపేటలో కూడా ఏర్పాటు చేశాయి. కాసం, ట్రెండ్స్, ఆకృతి, ఆమిక, నవకళ, శ్రీకళ, వి.ఎస్ ఫ్యాషన్స్, చక్రవర్తి ఫ్యాషన్స్, ప్రియాంక, కామధేను సిల్క్స్ షోరూమ్‌లతోపాటు పురుషుల వస్త్రాలకు సంబంధించి అత్యుత్తమమైన దుకాణాలుగా పేరెన్నికగన్న పీటర్ ఇంగ్లాండ్, వైట్‌హౌస్ దుకాణాలను జగ్గయ్యపేటలో అందుబాటులో ఉండటం గమనార్హం. ఎలక్ట్రానిక్స్ రంగానికి సంబంధించి విజయ డిజిటల్స్ ఉండగా, మరో కొద్ది రోజుల్లో సత్య ఎలక్ట్రానిక్స్ కూడా రాబోతుంది. రిటైల్ మార్కెటింగ్‌లో కూడా రిలయన్స్ స్మార్ట్, మోర్ సూపర్ మార్కెట్లు ఇక్కడ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి.

వైద్యరంగంలో ..

జగ్గయ్యపేట పట్టణ ప్రజలతో పాటు కూడా గ్రామీణ ప్రజలకు కూడా కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యం అందుతోంది. విజయవాడకు చెందిన అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన వైద్యు లు వారంలో అన్ని రోజులు ఇక్కడికి వస్తుంటారు. స్మైలి, శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులతోపాటు మరో 20కిపైగా ప్రైవేట్ వైద్యశాలలు, ల్యాబ్‌లు, సిటీస్కాన్ సెంటర్లు విజయవాడస్థాయి వైద్య సేవలను ఇక్కడ అందిస్తున్నాయి.

ఆటోమొబైల్ రంగంలోనూ..

పట్టణంలో హీరో, హీరోహోండా, సుజికి, టివియస్ కంపెనీలకు చెందిన షోరూంలతో పాటు కార్లకు సంబంధించి మారుతీ సుజికి, హ్యుండాయ్, టాటా నిక్సాన్ షో రూంలు జగ్గయ్యపేటలో ఉన్నా యి. ఇలా జగ్గయ్యపేట పట్టణం విద్య, వాణిజ్య, వ్యాపార, రియల్ ఎస్టేట్ రంగాల్లో గణనీయ అభివృద్ధిని సాధిస్తోంది.